క్లుప్తంగా

నర్సప్పగూడలో విద్యుత్ మరమ్మతులు

గ్రామానికి సరఫరా పునరుద్ధరణ

సాక్షి ఎఫెక్ట్..

నందిగామ: మండల పరిధిలోని నర్సప్పగూడ లో గత రెండు రోజులుగా విద్యుత్ సరఫరా లేక గ్రామస్తులు ఇబ్బందులు పడ్డారు. దీంతో విద్యుత్ సమస్యపై సాక్షిలో ఆదివారం 'అంధకారంలో నర్సప్పగూడ' అనే శీర్షికన ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. విద్యుత్ సిబ్బంది గ్రా మంలోని వి ద్యుత్ లైన్‌ను పరీక్షించి సమస్య ఎక్కడ ఉందో తెలుసుకొని తెగిపోయిన విద్యుత్ తీగలను సరిచేసి గ్రామానికి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సాక్షిని అభినందించారు. సాక్షిలో వచ్చిన కథనంతో నే అధికా రులు త్వరగా స్పందించారని వారు పేర్కొన్నారు.


ఘనంగా మల్లన్న జాతర



పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

శంకర్‌పల్లి: ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని శేరిగూడ గ్రామంలో మల్లన్న జాతర మహోత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే జాతరలో పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతర ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకని అన్నారు. దేవాలయ ఆవరణలో అగ్ని గుండాల ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి నుంచి స్వామి వారికి బోనాలను సమర్పించుకున్నారు. కార్యక్రమంలో చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, ఎంపీపీ గోవర్ధన్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ మైలారం సత్యనారాయణ, ఉప సర్పంచ్ ఇంద్రసేనారెడ్డి, కురుమ సంఘం అధ్యక్షుడు నర్సింహులు, ఉప అధ్యక్షుడు చీర శ్రీనివాస్ , ఏఎంసీ చైర్మెన్ పాపారావు, నాయకులు గోపాల్, సాత ప్రవీణ్‌కుమార్, శ్రీనాథ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కవి రవిప్రకాష్‌కు అభినందనలు



కవిత్వాన్ని వినిపిస్తున్న రవిప్రకాష్ హర్మాళ్

షాద్‌నగర్‌టౌన్: శ్రీ శుభకృత్ నామ ఉగాది కవి సమ్మేళనాన్ని పురస్కరించుకొని ఆదివారం మహబూబ్‌నగర్‌లోని టీచర్స్ కాలనీలోని లుంబిని పాఠశాలలో నిర్వహించిన కవి సమ్మేళనంలో షాద్‌నగర్‌కు చెందిన యువకవి రవిప్రకాష్ హర్మాళ్ పాల్గొన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో జరిగిన కవి సమ్మేళనంలో తెలుగు నామ సంవత్సరంపై కవి రవిప్రకాష్ హర్మాళ్ కవిత్వాన్ని వినిపించి అభినందనలు పొందారు.

కృష్ణయ్యకు ఘన సన్మానం



కృష్ణయ్యను సన్మానిస్తున్న గ్రామస్తులు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలం ముష్టిపల్లి గ్రామానికి చెందిన కృష్ణయ్య సంస్కృత విభాగంలో పీహెచ్‌డీ పూర్తిచేసి ఇటీవలే డాక్టరేట్ అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఆదివారం స్థానికులు శాలువాలు, పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ సత్యప్రమోద్‌రావు మాట్లాడుతూ.. కృష్ణయ్యను అందరు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కృష్ణయ్య ఒకవైపు కుటుంబ భారం మోస్తూ, తన స్వగ్రామంలో గోశాలను నిర్వహిస్తూ డాక్టరేట్ పుచ్చుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో నాయకులు వెంకటేశ్వర్‌రెడ్డి, అంజయ్యగౌడ్, శ్రీనివాసుగౌడ్, వెంకట్‌రెడ్డి, బుచ్చిలింగం పాల్గొన్నారు.

వర్షానికి కూలిన ఇల్లు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచ్

మొయినాబాద్/చేవెళ్ల: చేవెళ్ల మండల పరిధిలోని రామన్నగూడలో వర్షానికి ఇల్లు కూలింది. శనివారం రాత్రి బలమైన గాలులు వీస్తూ వర్షం పడడంతో గ్రామానికి చెందిన దుంస లలిత ఇల్లు పైకప్పు రేకులు ఎగిరిపోయాయి. వెంటనే ఇంట్లో నుంచి అందరూ బయటకు రావడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఇల్లు కూలిపోవడంతో లలిత కటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ లావణ్య కూలిన ఇల్లును పరిశీలించారు. బాధిత కుటుంబానికి రూ.50 వేలు ఆర్థిక సహాయం అందజేశారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం

- చేవెళ్ల, షాద్‌నగర్‌లో పేపర్ల లీకేజీపై కాంగ్రెస్ నాయకుల నిరసన
- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కొత్తూరు: సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

కొత్తూరు: బీజేపీతో కుమ్మక్కై బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో అక్రమాలకు పాల్పడుతుందని కొత్తూరు కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ మాదారం నర్సింహాగౌడ్ ఆరోపించారు. టీఎస్‌పీఎస్సీ ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారాన్ని నిరసిస్తూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు కొత్తూరు పట్టణంలో ఆయన పలువురు నాయకులతో కలిసి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం ఆయనతో పాటు పలువురు నాయకులు మాట్లాడుతూ... బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో అధికారులు చేసే తప్పిదాలకు విద్యార్థులు, నిరుద్యోగులు అన్యాయానికి గురవుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ శాఖల పరిపాలనలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. అందుకే పోటీ పరీక్షల ప్రశ్నాపత్రాలు లీకేజీలు అవుతున్నట్లు ఆరోపించారు. ఇలాంటి మోసాలు, అన్యాయాలపై ప్రశ్నించే నాయకులను అరెస్టులు చేసి ప్రభుత్వం నిజాలను దాచాలని చూడడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీను, గోపాల్‌నాయక్, కృష్ణగౌడ్, జహంగీర్, సద్దాం విఠల్‌చారి, వెంకటేష్ పాల్గొన్నారు.

కుటుంబాన్ని రక్షించుకునేందుకే బీఆర్ఎస్ పాలన

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబాన్ని రక్షించుకునేందుకే బీఆర్ఎస్ పాలన కొనసాగుతోందని టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి శంకర్ అన్నారు. పట్టణంలోని ముఖ్యకూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ కవిత, మంత్రి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ..అధికారులు లంచం అడిగితే చెప్పుతో కొట్టాలని చెప్పిన సీఎం కేసీఆర్ లిక్కర్ స్కాంలో కవితను, గ్రూప్–1 పేపర్ లీకేజీలో కేటీఆర్‌ను దేనితో కొడతారని ప్రశ్నించారు. లిక్కర్ స్కాంలో దొరికిన కూతురును, టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీతో సంబంధం ఉన్న కొడుకు కేటీఆర్‌ను సీఎం కేసీఆర్ వెనకేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ఉన్న సమస్యలను గాలికొదిలేసి తన కుటుంబాన్ని కాపాడుకునేందుకు మంత్రులు, ఎమ్మెల్యేలతో కేసీఆర్ ఢిల్లీ వెళ్లారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో ఈ రాష్ట్రం బాగుపడదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

కొందుర్గు: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీ పట్ల కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండల కేంద్రాల్లో కాంగ్రెస్ నాయకులు నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడుతూ.. పేపర్ లీకేజీకి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల కమిటీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, రాజు, నాయకులు ఆంజనేయులు, ఎజాజ్‌అలీ, సత్తయ్య, మాధవరెడ్డి, యాదగిరి, రామస్వామి పాల్గొన్నారు.



షాద్‌నగర్‌రూరల్: కవిత, కేటీఆర్‌ల దిష్టిబొమ్మలను దహనం చేస్తున్న నాయకులు



కొందుర్గు: ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

ఇళ్లలోకి చేరిన వర్షం నీరు



మొయినాబాద్: అధికారుల నిర్లక్ష్యం.. కాంట్రాక్టర్ కక్కుర్తి.. ముందుచూపులేని పనితనంతో వర్షం నీరు ఇళ్లలోకి చేరింది. రాత్రి సమయంలో అకస్మాత్తుగా ఇళ్లలోకి వర్షం నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడ్డారు. మొయినాబాద్ మండల పరిధిలోని సురంగల్‌లో శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో వర్షం నీరు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీలోకి వెళ్లడంతో మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. కొంతకాలం క్రితం గ్రామంలో నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీని ముందు చూపు లేకుండా నిర్మించారు. ఇళ్లలోని మురుగునీరు వెళ్లేందుకు నిర్మించిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్‌లోకి వర్షం నీరు వెళ్లే విధంగా పైపులు వేశారు. డ్రైనేజీ పైపులు చిన్న సైజువి వేయడంతో పాటు పల్లం నుంచి ఎత్తుకు నీళ్లు వెళ్లేలా డ్రైనేజీ లైన్‌ను నిర్మించారు. దీంతో కురిసిన వర్షం నీరు డ్రైనేజీ పైపుల్లో పట్టక మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. లోతట్టులో నివాసం ఉంటున్న లక్ష్మి, రామగళ్ల శ్రీకాంత్, మాణిక్యం ఇళ్లలోకి చేరాయి. ఇళ్లలో బట్టలు, బియ్యం, వంట సరుకులు, సామగ్రి మొత్తం తడిసిపోయాయి. రాత్రి సమయంలో వర్షం నీళ్లు ఇళ్లలోకి చేరడంతో కుటుంబ సభ్యులంతా చర్చిలో పడుకున్నారు. గ్రామ సర్పంచ్ గడ్డం లావణ్య అంజిరెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించారు. సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయాలి

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్



కళాజాత వద్ద మాట్లాడుతున్న శ్రీనునాయక్

కేశంపేట: కార్మికులకు కనీస వేతన చట్టాన్ని అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనునాయక్ అన్నారు. ఏప్రిల్ 5న ఢిల్లీలో నిర్వహించనున్న మద్దూర్ కిసాన్ సంఘర్ష ర్యాలీని జయప్రదం చేయాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కళాజాత బృందం ఆదివారం మండల కేంద్రానికి చేరుకుంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీనునాయక్ మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నల్లధనాన్ని వెలికితీసి నిరుపేదలకు పంపిణీ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసీ, రైల్వే, విమానయాన సంస్థల్లో ప్రైవేటీకరణను ప్రోత్సాహిస్తూ విదేశి పెట్టుబడులను ఆహ్వానిస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా నిర్వహించనున్న చలో ఢిల్లీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో జగన్, రాజు, రవి, సాలయ్య, కుర్మయ్య, కిష్టయ్య, శేఖర్, అఖిల్, శ్రీనివాస్, ధనుంజయ్, రాములు తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, నేతలు

షాద్‌నగర్‌టౌన్: శ్రీరామ నవమిని పురస్కరించుకొని హిందూవాహిని ఆధ్వర్యంలో ఈనెల 30న నిర్వహించే శ్రీరామ శోభాయాత్రకు సంబంధించిన వాల్‌పోస్టర్లను నిర్వాహకుల ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పట్టణంలోని కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో శోభాయాత్ర నిర్వాహకులు చెట్ల వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీరామ చంద్రమూర్తిని అందరు ఆదర్శంగా తీసుకొని యువత సన్మార్గంలో నడవాలని అన్నారు. కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీవర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర నాయకుడు బండారి రమేష్, ఎమ్మె సత్యనారాయణ, వెంకటేశ్వర్‌రెడ్డి, ప్రభాకర్, కుమార్, కిరణ్, మధు, భూషణం,శ్రావణ్, గుడాల రమేష్, కృష్ణ, లింగారం సాయి, రాజుయాదవ్, వీరేందర్, మధుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దైవచింతనతో మానసిక ప్రశాంతత



మాట్లాడుతున్న ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి

కొత్తూరు: ఆధ్యాత్మికత చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని వైఎంతండాలో ఆదివారం నిర్వహించిన శ్రీలింగ బసవేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఆలయాలు హిందు సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. దైవ చింతన కలిగిన వారు సాటి వారిపట్ల ఎంతో ప్రేమానురాగాలతో మెలుగుతారని చెప్పారు. భక్తిగీతాల ఆలాపన, భజనలు వంటి కార్యక్రమాలతో ప్రజల మధ్యన భక్తి, స్నేహభావం పెరుగుతాయని పేర్కొన్నారు. అనంతరం ఎంపీపీను స్థానికులు శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ అరుణ, ఎంపీటీసీ ధాకి, నాయకులు చందర్‌నాయక్, దశరథ్‌నాయక్, జయేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, రాజు, శంకర్, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

డబుల్ ఇళ్ల పంపిణీలో ప్రభుత్వ నిర్లక్ష్యం

వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య



సమావేశంలో మాట్లాడుతున్న జంగయ్య

మొయినాబాద్/చేవెళ్ల: పేదలకు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ఇవ్వడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి వహిస్తుందని సీపీఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య విమర్శించారు. ఆదివారం చేవెళ్లలోని ఆర్అండ్ బీ గెస్ట్‌హౌస్‌లో వ్యవసాయ కార్మిక సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నీళ్ల మూటలుగా మారాయని మండిపడ్డారు. దళితులకు మూడెకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, పేదలకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు ఇప్పటికీ ఇవ్వలేదన్నారు. రోజుకో కొత్త హామీ ఇస్తూ ప్రజలను మభ్యపెడుతూ అధికారంలో కొనసాగుతున్నారని ఆరోపించారు. పేపర్ లీకేజీతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో ఈ ప్రభుత్వాలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రామస్వామి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి ప్రభులింగం, నాయకులు మల్లేష్, జంగయ్య, సత్యనారాయణ, సత్తిరెడ్డి, శ్రీనివాస్, సుదీర్, మంజుల, అమృత, స్వరూప, సుగుణమ్మ, లలిత, శ్రావణి, శ్రీశైలం పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

షాద్‌నగర్: నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం సహాయనిధి 157 మంది లబ్ధిదారులకు రూ.75.28 లక్షల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ తెలంగాణలో అభివృద్ధి సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైతే ఏం జరుగుతుందని మాట్లాడిన ప్రతిపక్ష, విపక్ష పార్టీల నేతలు కళ్లు తెరిచి చూడాలన్నారు. గతంలో ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే అధికారం చేపట్టిన పార్టీలు ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారో వివరించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం బీఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నేతలు లేనిపోని మాటలు మాట్లాడడం సరికాదన్నారు. షాద్‌నగర్‌లో 2018 నుంచి ఇప్పటి వరకు 2244మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి నుంచి రూ.11.6కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి లబ్ధిదారులకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌యాదవ్, నరేందర్, గణేష్, ఇద్రీస్, వెంకట్‌రాంరెడ్డి, నారాయణరెడ్డి, విశాల, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మణ్‌నాయక్, దామోదర్‌రెడ్డి, బక్కన్నయాదవ్, లక్ష్మీ నర్సింహ్మారెడ్డి, సత్యనారాయణ, సయ్యద్ సాధిక్, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అంబలి పంపిణీ



విద్యార్థులకు అంబలి పోస్తున్న నిర్వాహకులు

కేశంపేట: మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు ఆధ్వర్యంలో అంబలిని అందజేస్తున్నారు. పాఠశాలలకు ప్రభుత్వం ఒక్కపూట బడులను ఇచ్చిన రోజు నుంచి ఈ విద్యా సంవత్సరం ముగిసే వరకు ప్రతి రోజు ఒక్కో విద్యార్థికి 10 గ్రాముల చొప్పున బెల్లం, రాగితో తయారైన పౌష్టికాహారమైన అంబలిని అందించనున్నట్లు ట్రస్టు నిర్వాహకులు తెలిపారు. శ్రీసత్యసాయి అన్నపూర్ణ ట్రస్టు కర్ణాటక రాష్ట్రంలోని చిక్‌బళ్లపురం జిల్లా ముదినేహళ్లి వద్ద ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ట్రస్టు 23 రాష్ట్రాలు, నాలుగు కేంద్ర పాలిత ప్రాంత రాష్ట్రాల్లోని 16వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలో 12లక్షల మంది విద్యార్థులకు అంబలితో పాటు పౌష్టికాహారం అందిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శనివారం మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అంబలిని మండల ఇన్‌చార్జి విద్యాధికారి మనోహర్ పరిశీలించారు. దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు పౌష్టికాహారం అందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా

షాద్‌నగర్‌రూరల్: ఉన్నత విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని క్రిష్ణవేణి పాఠశాల ప్రిన్సిపాల్ రఫత్‌సుల్తానా అన్నారు. పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలోని క్రిష్ణవేణి పాఠశాలలో ఆదివారం 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రఫత్‌సుల్తానా మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో ఎక్కడ విద్యను అభ్యసించినా మన విద్యకు పునాది వేసిన పాఠశాలను మరిచిపోవద్దన్నారు. ప్రతి విద్యార్థి పైచదువులను అభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అన్నారు. రాబోయే వార్షిక పరీక్షల్లో 10జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతులను తీసుకురావాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం

- బీజేవైఎం మండల అధ్యక్షుడు సత్యనారాయణ
- సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం



కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు

మొయినాబాద్/చేవెళ్ల: టీఎస్‌పీఎస్సీ పేపర్ లీకేజీలో ప్రభుత్వ పెద్దల హస్తం ఉందని బీజేవైఎం మండల అధ్యక్షుడు సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం మండల కేంద్రంలో పేపర్ లీకేజీని నిరసిస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్‌పై ప్రభావం చూపే ఈ వ్యవహారాన్ని గాలికొదిలేసి సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు కవిత లిక్కర్ కేసుపై శ్రద్ధ చూపడం సిగ్గుచేటన్నారు. అధికార మదంతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని మండిపడ్డారు. పేపర్ లీకేజీ పై పోరాటం చేస్తున్న యువమోర్చా నాయకులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు రమేష్, అనంతరెడ్డి, మ ల్లారెడ్డి, కృష్ణగౌడ్, వెంకట్‌రెడ్డి, సర్వలింగం, ఆంజనేయులు గౌడ్, శ్రీనివాస్, కృష్ణ, శ్రీనివాస్‌యాద వ్, మహేందర్‌రెడ్డి, భాస్కర్, రాజు, అభిలాష్ పాల్గొన్నారు.

సెమీఫైనల్‌కు చేరిన వాలీబాల్ పోటీలు



కొనసాగుతున్న వాలీబాల్ పోటీలు

మొయినాబాద్‌రూరల్: మండల పరిధిలోని చిన్న మంగళారంలో ప్రారంభమైన జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలు ఆదివారం రెండవ రోజు సెమిఫైనల్‌కు చేరాయి. నాలుగు జట్లు పోటీపడుతున్నాయి. ఈ క్రీడలు అర్థరాత్రి ముగిసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా వాలీబాల్ క్రీడల నిర్వాహకులు, మండల బీసీ సెల్ అధ్యక్షుడు అంజనేయులు మాట్లాడుతూ.. గ్రామంలో వాలీబాల్ క్రీడలు నిర్వహించేందుకు గ్రామస్తులందరూ సహకరించడం అభినందనీయమన్నారు. వివిధ ప్రాంతాల నుంచి వాలీబాల్ క్రీడల పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు స్నేహ సంబంధాలతో పాటు ఆనందంగా క్రీడల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుకన్య, మాజీ సర్పంచ్‌లు బాలమణి, వాసుదేవ్, మాజీ ఎంపీటీసీ యాదయ్య, గ్రామస్తులు గోపాల్‌రెడ్డి, రాములు, వెంకటేష్, నర్సింగ్‌రావు, శ్రీనివాస్, భిక్షపతిగౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, రాజు, శంకరయ్య, పద్మారావు, రాములు పాల్గొన్నారు.

స్వయం ఉపాధితో ఆర్థికాభివృద్ధి

బీఆర్ఎస్ నాయకుడు కార్తీక్‌రెడ్డి



కార్తీక్‌రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు

మొయినాబాద్‌రూరల్: నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేవని నిరాశ చెందకుండా తమకు తోచిన స్వయం ఉపాధి వ్యాపారాన్ని ఎంచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, మండల జెడ్పీటీసీ సభ్యులు కాలె శ్రీకాంత్‌లు అన్నారు. మండల పరిధిలోని అమ్డాపూర్ గ్రామంలో యువకులు ప్రవీణ్ రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డిలు స్వయం ఉపాధి వ్యాపారాన్ని ఏర్పాటు చేసుకోగా వ్యాపార సంస్థను అతిథిగా కార్తీక్‌రెడ్డి, కాలె శ్రీకాంత్‌లు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. స్వయం ఉపాధి కోసం ప్రభుత్వం బ్యాంకుల ద్వారా రుణాలు అందించడం జరుగుతుందన్నారు. నిరుద్యోగులుగా మిగిలిపోకుండా స్వయం ఉపాధి వైపు అడుగులు వేసినప్పుడే ఆర్థిక అభివృద్ధితో పాటు కుటుంబ పోషణ అభివృద్ధి చెందుతుందని సూచించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ స్వయం ఉపాధి కోసం ఎన్నో సంక్షేమ, అభివృద్ధి నిధులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నాగార్జునచారీ, మాజీ సర్పంచ్ నర్సింహ్మారెడ్డి, సుల్తాన్‌పల్లి ఎంపీటీసీ సిద్ధులు, సర్దార్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాహుఫ్, మాజీ వైస్ చైర్మన్ దప్పు రాజు, జీవంతు, గ్రామ నాయకులు మణ్నె సత్యశివరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.